## ఆశ —

ఆశపుట్టింది
చిగురు పెట్టింది
పూలు పూసింది
పిందె లేసింది
పంటపండే రోజు లొస్తాయి.
హాయిగ ఉండేరోజు లొస్తాయి.

ఆశతో నాదిగులు
మాసి పోయింది
ఆశతో నా కమా
వాళ్ళి పోయింది
ఆశపండే రోజు లొస్తాయి
హాయిగ ఉండే రోజు లొస్తాయి

—

## హితవు —

లేనిపోని ఊహలేల
కానివారు కోరనేల
ఆశలేక ఉన్న వాని
ఆనుభవిస్తుందామురా !
గొప్పవా డనిపించుకొన, నీ
చెప్పుగూ తలపెట్టబోకుర
గొప్పవారి బ్రతు కదెప్పుడు
నిప్పుతోటి ఆటరా !
న్యాయవృత్తిని చేసుకుంటూ
హాయిగా బ్రతక వాలిరా !
యేమియెరుగని పేదజనముల
నోరుకొట్టరాదురా !

—



## బూటకం —

రంగు రంగు బట్టలేసి
హంగు చేస్తున్నావురా !
లోకమంతా నీవు వెట్టి
మూకలని తలుస్తావురా !

ఆడుగుచున్న పాల కెప్పుడు
హాని కలుగ బోదురా !
పొంగి పొర్లి పైకి లేస్తే
హాయిపా రౌతాయిరా !

పడకకుర్చీలోన కాళ్ళ
బార చాపు కుంటావు
కమ్మలంతా చుట్టు చేరి
సేవచేయ మంటావు.

కాయ కష్టం చేసుకుంటూ
హాయిగా జీవించెదరు !
వారికేదో తిండిపోలా
దారి చూపుత నంటావు.

ఊరి అపో పెద్దమాదిరి
నీతి కొండుక మేపులు
కూడు గుడ్డలేక మనుషులు
కుళ్ళి చస్తున్నప్పుడు.

నీతి నొరుగని వట్టి తిండి
పోతులెందుకు చెప్పరా !
వారె వహ్వా ! ఏమిస్వాముల
వారు దొరికినారురా !

మౌనమంటూ గిప్తనమంటూ
మాటలాడ బోరురా !
తిండిమాత్రం రెండు పూట
లుండి తీర వలెనురా !

స్త్రీలతో సహవాసముంటే
మాయలో బడిపోతారంటావు.
సృష్టిచేసినవాడి దత్త
మట్టి బుజ్జ కాదురా !

ఒకరి కొకరు తోడునీడై
సుఖముగా బ్రతకాలరా !
పళ్లువంచి పాటుపడి, బ్రతు
కొక్క బుద్ధి వలెనురా !

దేవు డేదో కొండగుహలో
దూరి దాక్కోలేదురా !
ముందు వెనుకలు చూడ కెందుకు
చిందు లేస్తున్నావురా !



పారిపోయెక్క వానికేమి
దారి కనబడు తుందిరా !
ఆగి చూడు బాట అర్థం
లాగ కనబడు తుందిరా !

దేవుడు లేనట్టి దొరచే
దో, చూపి మాట్లాడరా !
పక్కనుండే నవ్వుతూ నీ
పరిహాసిస్తుంటాడురా !

దేవు డెప్పుడు ఉన్నదానిని
పాడుచేయ మనడురా !
మంచిచెడ్డ బాగుగా, యో
చించి బాట మెలగాలరా !

ఎద్దు వంటి దేహముంటే
ఏమిలాభ ముందిరా !
బుద్ధి సూక్ష్మముంటే, మర్మ
మెద్దొ సులువుగ దొరుకురా !

అన్నదల్లా, విన్నదల్లా
ఆచరించ రాదురా !
ఒంటిగా కాసేపు యోచన
ఉండే దిక్కే లేదురా !

ఏమిచేయలేక వ్రాసిన
వెఱ్ఱిపాటిది కాదురా !
వేదమంతా వెతికి వెతికి
ఏరికట్టిన మూటరా !

—